www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

శనివారం, 4 మే 2024 పేజీలు : 4

## మత విద్వేషాలను రెచ్చగొడుతున్న ప్రధాని మోది

- తాళిబొట్లు ముస్లింలకు ఇస్తామన్న దుష్ప్రచారం నీచం
- లౌకికవాదం కోసం రాహుల్ గాంధీ ప్రధాని కావాల్సిందే..
- నగరంలో రోడ్ షోలో రెవెన్యూ మంత్రి పొంగులేటి....
- మా సర్కార్ ను పడేస్తామన్నంత దమ్ము విపక్షాలకు లేదు..
- సోనియా పిలిచి మరీ రఘురాం రెడ్డికి టికెట్ ఇచ్చారు: మంత్రి తుమ్మల...



2లో..




### తెలంగాణకు బిజెపి ఏమి ఇచ్చింది

# గాడిద గుడ్డు

### సీఎం రెవెంత్ రెడ్డి



ఎండపల్లి మండలం రాజారాం పల్లిలో పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ కు మద్దతుగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మీన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన జాతర బహిరంగ సభలో సీఎం రెవెంత్ రెడ్డి పాల్గొన్నారు. బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణకు ఏమి అడిగిన బిజెపి గాడిద గుడ్డు ఇచ్చిందని,కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే నేతకాని వర్గానికి ఒక కార్పొరేషన్ చేస్తాం,7 నియోజకవర్గంలో రెండు లక్షల మెజార్టీతో గడ్డం వంశీని గెలిపిస్తే నేను మిరడిన వన్నీ చేపిస్తా,మధ్యాహ్నం రావాల్సి ఉండగా రాహుల్ గాంధీ నామినేషన్ కు వెళ్లడంతో అందుకే లెట్ అయిందని,ఈ పెద్దపల్లి ప్రతానికి ఒక చరిత్ర ఉందని,ప్రపంచ దేశాలతో పోటీ పడుతున్నామన్న మంటే పి వి నరసింహారావు వల్లనే,కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మూడు రంగుల జెండా చేతపట్టి గెలిపించారని,సింగరేణి ని కాపాడింది కాకా వెంకటస్వామిమాజీ మంత్రికొప్పుల ఈశ్వర్ లక్ష్మ న్ కుమార్ ను గెలిచినా కలెక్టర్ కాళ్ళు పట్టుకొని గెలిచిండని,ఈ ప్రాంతంలో బి ఆర్ ఎస్ కు ఎంపీ అభ్యర్థి లేకనే కొప్పుల ఈశ్వర్ కు ఇచ్చారని,ఈ ప్రాంతంలోని నీళ్లను ఈ ప్రాంత వాసులకు ఇవ్వకుండా వేరే ప్రాంతాలకు తరలించారు బి ఆర్ ఎస్ ప్రభుత్వం,ఈ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ కు దెబ్బ కొడితే కథం కావాలి,తెలంగాణ కు అన్యాయం చేసింది మోడీ కదా,తెలంగాణ కు ఏమి ఇవ్వకుండా గుజరాత్ కు ఇస్తున్నారు బిజెపి మోడీ,తెలంగాణ ప్రాంతానికి సవితి తల్లి ప్రేమ చూపిస్తున్నారు.

వెల్గటూర్/జగిత్యాల/ అక్షరం న్యూస్

2లో..

### మున్నేరుకి ఇరువైపులా నిర్మిస్తున్న

# సిసి ప్రొడక్షన్ వాల్ పనులపై సమీక్ష..

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్):** శుక్రవారం: ఈరోజు ఉదయం మున్నేరుకి ఇరువైపులా నిర్మిస్తున్న సీసీ ప్రొటెక్షన్ వాల్ పనులపై నిర్మాణ సంస్థ ప్రతినిధులతో రాష్ట్ర వ్యవసాయ,సహకార, చేనేత, మార్కెటింగ్ శాఖ మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు.

**మంత్రి తుమ్మల సూచనలు..**

- ☞ నదిని రక్షించుకుంటూనే నదికి ఇరువైపులా గృహాలు నిర్మించుకున్న వారితో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలి....
- ☞ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం వలన మున్నేరు కి ఇరువైపులా ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొనెలాగ నిర్మాణం చేపట్టాలి....
- ☞ వాల్ నిర్మాణం ప్రారంభం అయ్యే గోళ్ళపాడు ఆనకట్ట నుండి చివరి ప్రకాష్ నగర్ ఆనకట్ట వరకు నిత్యం నీరు నిలువ వుండేలా చర్యలు తీసుకోవాలి,అవసరమైతే మధ్యలో చిన్న చిన్న చెక్ డ్యాముల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలి.... ఖమ్మంలో నానాటికి పెరుగుతున్న ట్రాఫిక్ దృష్టిలో పెట్టుకొని బైపాస్ రోడ్డు

మిగతా2 లో..

### నేటి సీఎం సభను

# జయప్రదం చేయండి

- తెలంగాణ రైతులకు త్వరలో పంట నష్ట పరిహారం
- రైతు బంధు వ్యవసాయ శాఖ మంత్రి : తుమ్మల
- బహిరంగ సభ ప్రాంగణాన్ని ఎమ్మెల్యేలతో కలిసి పరిశీలించిన మంత్రి తుమ్మల



**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ అక్షరం న్యూస్:** ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ నేడు కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరుగు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ ఏర్పాట్లు ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి

మిగతా2 లో..

# తెలంగాణకు బిజెపి ఏమి ఇచ్చింది గాడిద గుడ్డు



(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ,కొప్పుల ఈశ్వర్ మంత్రి అయ్యడంటే కాంగ్రెస్ రిజర్వేషన్ ఇస్తేనే అయ్యాడని,దేశంలో కులగణన చేయబోతోంది కాంగ్రెస్ పార్టీ,మళ్ళీ బిజెపి వస్తే రిజర్వేషన్ ప్రక్రియను రద్దు చేస్తుంది,దళితుల,గిరిజనుల హక్కులను కాల రాస్తోంది బీజేపీ పార్టీ,దేశంలో 55 సంవత్సరాలు పాలన చేసింది కాంగ్రెస్ పార్టీ,కాంగ్రెస్ పార్టీకి పదవులు అవసరం లేదు అభివృద్ధి అవసరం,మన దేశంలో రిజర్వేషన్ కావాలంటే కాంగ్రెస్ రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాలి,కాంగ్రెస్ ప్రభుత్వం జోలికి వస్తే ఒకొక్కడిని లాగుల్లో తొండలు చొరగొడతమని,తెలంగాణకు ఏమి అడిగిన బిజెపి గాడిద గుడ్డు ఇచ్చింది,బిజెపి ఏమి ఇచ్చింది గాడిద గుడ్డు,నరేంద్ర మోడీ ఏమి తెచ్చాడు గాడిద గుడ్డు అని మాట్లాడారు. ఈ సభలో మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు వివేక్,ఠాకూర్,ప్రేమ్ సాగర్ రావు,వినోద్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి సీఎం సభను జయప్రదం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

తుమ్మల నాగేశ్వరావు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, ఖమ్మం జిల్లా డిసిసి అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం ఉదయం 10 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్తగూడెం చేరుకుంటారని కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం పార్టీల నాయకులు, కార్యకర్తలు వేలాదిగా పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొను బహిరంగ సభను జయప్రదం చేయాలని మంత్రి తుమ్మల కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో రైతులకు త్వరలోనే రైతుబంధు, పంట నష్టం, సాగునీటిని కూడా అందేలా చర్యలు చేపడతామన్నారు. గత ప్రభుత్వంలో వేల కోట్లు ఖర్చు చేసి నిరుపయోగంగా ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి నీరంతా వృధా చేసిందన్నారు . ఒకపక్క రాష్ట్ర ఆర్థిక నష్టాన్ని సవరించుకుంటూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తున్నట్లు వివరించారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నాలుగు నెలలో కూలిపోతుందంటూ వారి మధ్య కుదిరిన లోపాయ కారి ఒప్పందం ప్రకారం మాట్లాడుతున్నరన్నారు. రాష్ట్ర విభజన హామీల నెరవేర్చుకోవాలంటే జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రం నుంచి అత్యధిక పార్లమెంటు స్థానాలను గెలుచుకోవాలని, ఇందుకు పార్టీ నేతలు సమిష్టిగా కృషి చేయాలని తుమ్మల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాసు నాయక్, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, నాయకులు తుళ్ళూరి బ్రహ్మయ్య, విజయబాబు, బిక్కసాని నాగేశ్వరరావు, టీపీసీసీ నాగ సీతారాములు, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# మత విద్వేషాలను రెచ్చగొడుతున్న ప్రధాని మోది

**ఖమ్మం / ఖమ్మం టౌన్ / మే 3 / అక్షరం న్యూస్ :** – యావత్ దేశాన్ని చల్లగా చూసుకోవాల్సిన ప్రధాని మత విద్వేషాలను రెచ్చగొడుతూ.. పదవి కోసం వెంపర్లాడుతూ దుర్మార్గ పాలన సాగిస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి నగరంలోని వన్ టౌన్, త్రీ టౌన్ ప్రాంతాల్లో మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురా%శీ% రెడ్డి తో కలిసి రోడ్ షో నిర్వహించారు. జిల్లా పరిషత్ నుంచి మొదలై ముస్తఫా నగర్, చర్చి కాంపౌండ్, గాంధీ చౌక్ ప్రాంతాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా రెండు కార్నర్ మీటింగుల్లో ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. హిందువుల తాళిబొట్లు తీసేసి ముస్లింలకు ఇస్తారని.. బీజేపీ నీచపు వ్యాఖ్యలు చేస్తోందని అన్నారు. మతాలు, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ.. కాలం వెళ్లదీస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ పాలన నచ్చకనే మొన్నటి ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టారని తెలిపారు. మళ్ళీ ఇప్పుడు నక్క వినయాలతో కర్ర పట్టుకుని యాత్ర కు వస్తుండు అని, బీజేపీపై బహిరంగంగా విమర్శలు చేస్తూ, రాత్రుల్లేమో రహస్యంగా కలిసి మంతనాలు జరుపుతున్నారని ఆరోపించారు. ప్రజలు ఇప్పుడు గుర్తుకు వచ్చారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు కోతలు ఉంటాయనీ బీఆర్ఎస్ నాయకులు విమర్శిస్తున్నారని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిరంతరాయ విద్యుత్ సరఫరా చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల అనంతరం సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తామని అన్నారు. అర్హులైన ప్రతి పేదవానికి పక్కా ఇంటి సౌకర్యం కల్పిస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఉందని, మీ అందరి దీవెనలతో కేంద్రం లో కూడా రానుందని తెలిపారు. రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**ప్రభుత్వాన్ని పడేసే అంత దమ్ముందా..?: మంత్రి తుమ్మల...**

కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కూల్చేస్తామని కొందరు అంటున్నారని.. బీజేపీ కి కానీ బీఆర్ఎస్ కు కానీ అంత దమ్ముందా అని ప్రశ్నించారు. వారిలాగా అరాచకాలు చేయడం తమకు తెలియదని అన్నారు. తనకు కేవలం అభివృద్ధి మాత్రమే తెలుసని, మున్నేరు బ్రిడ్జి నుంచి లకారం వరకు తాను చేసిన పనులు ఎన్నో ఉన్నాయని తెలిపారు. జిల్లాను సస్యశ్యామలం చేయడం కోసం కృషి చేస్తున్నానని అన్నారు.

# మున్నేరుకి ఇరువైపులా నిర్మిస్తున్న సిసి ప్రొడక్షన్ వాల్ పనులపై సమీక్ష..

(మొదటి పేజీ తరువాయి)

నుండి ప్రకాష్ నగర్ బ్రిడ్జీ వరకు ప్రొటెక్షన్ వాల్ ను అనుకుని డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలి.....వాల్ నిర్మాణం వలన తలెత్తే డ్రైనేజీ సమస్యల విషయంలో మున్సిపల్ కార్పొరేషన్ ఇంజినీర్లతో చర్చించి సమస్యల పరిష్కారం చేసుకోవాలి....అంతే కాకుండా రోడ్లు భవనాల శాఖ,పంచాయితీ రాజ్,ఇరిగేషన్,విద్యుత్,పోలీస్, కేబుల్స్ విషయంలో బిఎస్ఎన్ఎల్ వంటి అన్ని శాఖల అధికారులు సమావేశం ఏర్పాటు చేసి వాల్ నిర్మాణం వలన భవిష్యత్తులో నగరం మీద ఎలాంటి ఒత్తిడి లేకుండా చూడాలని సూచించారు.. నిర్మాణ పనుల విషయంలో ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే నా దృష్టికి తీసుకురావాలని కలక్టర్ తో మాట్లాడి సమస్యలు పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని నిర్మాణ సంస్థ ప్రతినిధులకు హామీ ఇచ్చారు..



## క్రీడాకారులకు స్ఫూర్తినిచ్చిన మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) మే 3, అక్షరం న్యూస్:** మాజీ శాసనసభ్యులు స్వర్గీయ బిరుదు రాజమల్లు నిర్యాణపు మూడవ నెల సందర్భంగా సుల్తానాబాద్ పట్టణంలోని మిని స్టేడియంలో జరుగుతున్న ఖేలో ఇండియా ఖో ఖో కోచింగ్ క్యాంప్ లో క్రీడాకారులకు సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీ ముత్యాల రవీందర్ ఆధ్వర్యంలో అరటి పళ్ళు బిస్కెట్స్ పాకెట్స్, వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో బిరుదు రాజమల్లు క్రీడారంగానికి చేసిన సేవలను ఆయన కొనియాడారు. రాజమల్లు స్ఫూర్తితో పట్టణంలో ఎంతోమంది క్రీడాకారులుగా ఎదిగి వ్యాయామ ఉపాధ్యాయులుగా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఉపాధ్యాయులుగా పని చేస్తూ యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ అంతటి శంకరయ్య అంతర్జాతీయ క్రీడాకారులు గెల్లు మధుకర్, సీనియర్ క్రీడాకారులు అమిరిషెట్టి తిరుపతి జిల్లా మున్నూరు కాపు సెక్రెటరీ దొడ్ల దేవేందర్ పటేల్,ఆలేటి సంపత్ ప్రణయ్ తదితరులు పాల్గొన్నార

## ఇంటి వద్దే ఓటు వేసే కార్యక్రమం ప్రారంభం..



**ఖమ్మం/ తల్లాడ మే 3 (అక్షరంన్యూస్):** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా వృద్ధులు, వికలాంగులు ఇంటి వద్ద ఓటు వేసే కార్యక్రమాన్ని శుక్రవారం తల్లాడ మండలంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లారం, బాలపేట, గోపాలపేట, అన్నారుగూడెం గ్రామాల్లో ఓట్లు వేసే కార్యక్రమాన్ని చేపట్టారు. మండల సెక్టర్ ఆఫీసర్ అధికారి తాజుద్దీన్, ఎంపీడీవో చంద్రమౌళి,, తహసిల్దార్ రవి కుమార్, ఎంపీఓ శ్రీదేవి తదితరులు పరిశీలించారు. వికలాంగులు, వృద్ధులు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం దివ్యాంగులు వృద్ధులు ఇబ్బంది పడకుండా ఓట్లు వేసే కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ మద్దతుగా ప్రచారం.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), మే 3, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ మండలం కనుకుల-రామునిపల్లి గ్రామంలో బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కు మద్దతుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి ఐ.కే.పీ. సెంటర్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న రైతు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను రైతులకు హమాలి కార్మికులకు వివరించారు. మరోసారి మోడీ ను ప్రధాని చేయడానికి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రాజన్న పటేల్, నాయకులు ఇగరం రామస్వామి, నర్సింగోజు రమేష్, కొమ్మిడీ కుమార్ రెడ్డి,ఆకుల లక్ష్మణ్,మెంగాని కుమార్, కొమ్మిడి రాంరెడ్డి, శేఖర్ మాస్టర్,అప్పని సురేష్,సుబ్బాని సురేష్, వడ్లకొండ శశికుమార్ పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నేత బాధావత్ సైదులు నాయక్



**ఖమ్మం/ వైరా మే 3 (అక్షరంన్యూస్):** కొనిజర్ల మండలంలోని ఉప్పల్ చెలక గ్రామ సెక్రెటరీ చేవెళ్ల ఉపేందర్ కూతుర్ల ఓణీల అలంకరణ వేడుక కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉప్పల చెలక మాజీ సర్పంచ్ బాదావత్ సైదులు నాయక్ హాజరై చిన్నారులకు అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలని, విద్యాభ్యాసంలో మంచిగా రాణించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు గుగులోతు నరసింహారావు, గుగులోతు రాజేశ్వరరావు, గుగులోతు శ్రీనివాసరావు, నాగేశ్వరావు, తదితరులు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ పోట్ల నివాసానికి వెళ్లిన ఖమ్మం ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి..



**ఖమ్మం/ తల్లాడ మే 3 (అక్షరంన్యూస్) ఖమ్మం:** కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వర రావు నివాసానికి కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి శుక్రవారం వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల ప్రచార సరళి పై మాట్లాడుకున్నారు. వీరి వెంట మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, నాయకులు కొప్పుల చంద్రశేఖర రావు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత..



**ఖమ్మం /తల్లాడ మే 3 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్ల ఆగస్టీన్, అమృతమ్మ దంపతుల కుమారుడు సతీష్ కు జననీతో వివాహం శుక్రవారం అన్నారు గూడెం గ్రామంలో జరిగింది. ఈ వివాహ వేడుకకు అన్నారుగూడెం గ్రామ మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత హాజరై నూతన దంపతులను అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో పిల్లాపాపలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట స్థానికులు, మహిళలు ఉన్నారు.

# కాంగ్రెస్ కార్పొరేషన్ కార్యదర్శిగా కళ్యాణ్ నియామకం..

**జ్యోతి నగర్ మే 3 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ సెక్రటరీగా ఎన్టిపిసి ఇందిరమ్మ కాలనీకి చెందిన పోలు దాసరి కళ్యాణ్ ను నియమిస్తూ రామగుండం కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్ శుక్రవారం నియమక పత్రాలన్ని అందజేశారు. ఎన్టిపిసి ఏరియాలో గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా కళ్యాణ్ పనిచేస్తున్నాడు. ఈ సందర్భంగా కళ్యాణ్ తన నియామకానికి సహకరించిన ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ కు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తన నియామకంతో మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని కళ్యాణ్ తెలిపారు. డివిజన్లోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ



అండగా ఉంటానని వారికి ఏ సమస్యలు వచ్చిన పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. కళ్యాణ్ నియామకం పట్ల పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే

# నిరుపేదలకు సంక్షేమ ఫలాలు



**- ప్రేమ్ సాగర్ రెడ్డి**

**ఓదెల/ పెద్దపల్లి మే 03. (అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లి. హారిపురం, గ్రామాల్లో ఓదెల మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా ఉపాధి హామీ కూలీల వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గడ్డం వంశీకృష్ణ ను అధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ సందర్భంగా ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ
కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో నిరుపేదలకు సంక్షేమ ఫలాలు అందిస్తారని అదేవిధంగా ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని అన్నారు తప్పకుండా పార్లమెంటు ఎన్నికల్లో చేదు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని తెలిపారు
ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పిట్టల రవి. గుండేటి ఐలయ్య. సింగిల్ విండో మాజీ చైర్మన్ నారాయణరెడ్డి. జైపాల్ రెడ్డి. మాజీ సర్పంచ్ పుప్పాల శంకర్. మాజీ ఎంపిటిసి చొప్పరి రాజయ్య. మహేందర్ రెడ్డి. గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్. రఫిక్. అశోక్. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారుద.

## సొంత ఖర్చుతో సిబ్బందికి టోపీల పంపిణీ చేసిన మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /మే.03 /అక్షరం న్యూస్:** కొత్తగూడెం మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అనుక్షణం ఎండలో పనిచేయాల్సి వస్తుందని, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున పారిశుద్ధ కార్మికులు ఎండలోనే ఎక్కువ సమయం పని చేయవలసి వస్తుందని కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి తన సొంత ఖర్చుతో సుమారు 200 మంది పారిశుధ్య కార్మికులకు టోపీలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శానిటైజర్ ఇన్స్పెక్టర్ అశోక్ చౌహన్ ,నాగ చారి తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా ఏఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవం




**ఓదెల/ పెద్దపల్లి మే 03. (అక్షరం న్యూస్).** ఓదెల మండలం కనగర్తి గ్రామంలో ఏఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐవైఎఫ్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి లక్ష్మణ్ ఏఐవైఎఫ్ మాజీ జిల్లా నాయకులు శ్రీరామోజుల లక్ష్మీరాజ్యం జెండా ఆవిష్కరణ చేశారు నాయకులు మాట్లాడుతూ. మన దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత పాత్ర ప్రధానమైనది. యువతరంలో ప్రగతిశీల అభ్యుదయ భావాలను లౌకిక ప్రజాస్వామిక ఆలోచనలను నైతిక విలువలను మానవత్వ పాదు కోల్పోవడానికి అఖిల భారత యువజన సమైక్య ఏ ఐ వై ఎఫ్ కృషి సలుపుతున్నది దేశం కోసం ప్రాణార్పణ చేసిన భగత్ సింగ్. రాజ్ గురు. సుఖదేవ్. చంద్రశేఖర్ ఆజాద్ అల్లూరి సీతారామరాజు. కన్నెగంటి హనుమంతు. లాంటి అమరవీరుల వారత్వాన్ని పునికి పుచ్చుకొని స్వాతంత్రం ఉద్యమంలో. యువకులను సమకరించి వీరోచితమైన పోరాటాలు చేసింది. పట్టిపీడిస్తున్న తెల్ల దొరలను తరిమింది. దేశ స్వాతంత్ర అనంతరం నల్ల దొరలను అడ్డుకునేందుకు 1959 మే మూడో తేదీన ఏఐవైఎఫ్ గా ఆవిర్భవించింది. పొత్తిళ్లలోనే ఎన్నో ఉద్యమ ఆటుపోట్లను ఎదుర్కొని యువజన హక్కుల సాధనకు సామాజిక అభివృద్ధికి పాటుపడుతూ యువజన ఉద్యమాల వేదికగా ముందుకు సాగుతున్నది. ఏ ఐవైఎఫ్ పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని. సమగ్ర యువజన విధానంకోసం. విద్య వైద్య వ్యాపారాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు తాళ్ల పెల్లి సురేందర్ ఏఐవైఎఫ్ నాయకులు సలిగంటి రాజశేఖర్ ఏఐవైఎఫ్ మాజీ నాయకులు తాళ్ల పెల్లి ఓదేలు ఏఐవైఎఫ్ కనగర్తి శాఖ కొలిపాక శ్రీనివాస్ సిరి శెట్టి రవీందర్ సదానందం గాజుల సమ్మయ్య పెర్క కరుణాకర్ సదానందం మధునయ్య రమేష్ అనంతరం ఏఐవైఎఫ్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి లక్ష్మణ్ మరియు ఏ వై ఎఫ్ జిల్లా నాయకులు శ్రీరామోజులను లక్ష్మీరాజాం పెర్కా కరుణాకర్ లను శాలువులతో ఘనంగా సత్కరించారు.

## కాంగ్రెస్ పార్టీ లో చేరిన మండల పరిషత్ కో ఆప్టెడ్ సభ్యుడు ఎం. డి. షఫీఖ్ రహమాన్ పాషా



**చొప్పదండి /కరీంనగర్, మే 03( అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం సమక్షంలో చొప్పదండి మండల పరిషత్ కో ఆప్టెడ్ సభ్యులు, జిల్లా ఫోరమ్ అధ్యక్షులు ఎం డి షఫీఖ్ రహమాన్ పాషా,బూపాలపట్నం మాజీ సర్పంచ్ తోడేటి డేవిడ్, రాగంపేట మాజీ ఉప సర్పంచ్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్ లు కాంగ్రెస్ లో చేరినారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ముస్లిం మైనారిటీ ప్రజలు కాంగ్రెస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు కి అండగా ఉంటాము అని పాషా అన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ ముద్దం మల్లేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఆర్ఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దాం

**- కేంద్రంలో కాంగ్రెస్ గెలుపు మన రాష్ట్ర అభివృద్ధికి మలుపు 13వార్డు కౌన్సిలర్ : వనచర్ల విమల**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /మే.03 /అక్షరం న్యూస్:** కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితేనే తెలంగాణ రాష్ట్రం బాగుపడుతుందని, మనకు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ ఋణం తీర్చుకోవాలంటే ఖమ్మం బరిలో నిలిచిన రామసహాయం రఘురాం రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని 13 వార్డు కౌన్సిలర్ వనచర్ల విమల అన్నారు. రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఆమె పొంగులేటి ఆదేశాల మేరకు కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని బర్మాక్యాంప్ లో ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఆర్ఆర్ విజయాన్ని కాంక్షిస్తు విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ ప్రజాస్వామ్య, రాజ్యాంగ పరిరక్షణకు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అందరూ కలిసి కాంగ్రెస్ ని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అర్హులైన పేదలకు న్యాయం చేసేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని, అందుకోసం ఖమ్మం ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డి కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల నుంచి జరుగుతున్న సంక్షేమ పరిపాలనను వివరిస్తు కాంగ్రెస్ కు ఓటు వేసి గెలిపించాలని ఎవరికీ ఎటువంటి ఇబ్బంది వచ్చిన అండగ ఉంటానని స్వయంగా రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి ఇచ్చిన మాట ప్రజలకు గుర్తు చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో వనచర్ల కొండాస్వామి, కాండ్రెగుల సూర్యనారాయణ, రాయుడు వెంకట రమణ, పాకాలపాటి అనిల్, విత్తనాల కొండ, భవాని, సుధ, అరుణ, జ్యోతి, అనిత, యోగటీచర్, లలిత భవాని, బర్మా క్యాంప్ ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.

## విజయ దుర్గ మాత అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మాజీ సర్పంచ్ప్రత్యేక పూజలు నిర్వహించిన శివకుమార్ -లావణ్య

**జనగామ జిల్లా / రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మే 3 :** మండల కేంద్రంలోని శ్రీ విజయ దుర్గా మాత రెండవ వార్షికోత్సవ సందర్భంగా శుక్రవారం ఆలయ నిర్మాణ దాత రఘునాథపల్లి మాజీ సర్పంచ్ పోకల శివకుమార్ దంపతులు వేద పండితుల సమక్షంలో పంచామృతా అభిషేకం తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ చల్లంగా ఉండాలని కోరుకుంటూ, పాడిపంటలతో రైతులు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.



# నూతన ఐకేపీ కొనుగోలు ఉపకేంద్రం ప్రారంభం

**- పట్ల హర్షం వ్యక్తం చేసిన రైతులు**
**-రాగంపేట ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి చొరవతో ప్రారంభం అయిన ఐకేపీ కొనుగోలు ఉప కేంద్రము**



**చొప్పదండి/ కరీంనగర్, మే03 (అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు ఉపకేంద్రం ఏర్పాటు చేసి గత రెండు రోజులుగా కొనుగోళ్లు చేస్తుండడంతోరాగంపేట రైతులు కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేశారు. రాగంపేట గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం నడుస్తున్నప్పటికీ పల్లి గుట్ట ప్రాంతంలో ఉన్న దాన్యం కేంద్రానికి లారీలు పంపకుండా కుంటి సాకులు చెబుతూ కాలం గడపడంతో విసుగు చెందిన రైతులు రాగంపేట ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డికి ఫిర్యాదు చేశారు సింగిరెడ్డి కృష్ణారెడ్డి చొరవ తీసుకొని ప్రభుత్వ అధికారులతో ఐకెపి కేంద్రం నిర్వాహకులతో సంప్రదించి వెంటనే పల్లిగుట్ట ప్రాంతంలో ఉన్న ధాన్యం కొనుగోలు చేసే విధంగా ఏర్పాటు చేశారు. 20 రోజులుగా నిరీక్షించిన కూడా వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు చేయకపోవడం పట్ల రైతులు నిరసన వ్యక్తం చేశారు. తమ విజ్ఞప్తి మన్నించి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయించిన జిల్లా జాయింట్ కలెక్టర్ కు, ఐకెపి అధికారులకు కుర్మపల్లె గ్రామ ఐకెపి కేంద్రం నిర్వాహకులకు,సిబ్బందికి ఈ సందర్భంగా ఎంపీటీసీ కృష్ణారెడ్డి తో పాటు స్థానిక రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఇప్పటికైనా వివిధ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో దాన్యం సత్వరం తూకం వేసేలా, రవాణా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సింగిరెడ్డి కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ వార్డు సభ్యులు బసరవేణి శ్రీనివాస్ యామ శ్రీనివాస్, భూతగడ్డల ఓదయ్య, వెంకటేష్ ,సందనవేని కొమురయ్య, సిరవేణి రాజేశం, రమేష్, భూతగడ్డల కనకయ్య, గజ్జల లక్ష్మణ్, రాచకొండ మహేష్, లచ్చయ్య, ముత్యాల కొమురయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.